అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 11 డిశంబర్ 2024 పేజీలు : 04

# ట్రైబల్ అఫైర్ కేంద్ర మంత్రి జువల్ ఓరంని మర్యాద పూర్వకంగా కలిసిన అనంత ఎంపి అంబికా లక్ష్మినారాయణ



కేంత్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం అర్బన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్, అనంతపురం జిల్లాలో షెడ్యూల్డ్ ట్రైబ్ ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను గురించి, గిరిజన సంక్షేమ శాఖలో అమలు కావాల్సిన కేంద్ర పథకాలను కార్యక్రమాలను త్వరగా అమలు చేయాలని, వారి సంక్షేమానికి నిధులు ఇవ్వాలని, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై మంత్రితో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి బోయ సామాజిక వర్గానికి సంబంధించి చాలా కాలంగా నలుగుతున్న సమస్యను మీ దృష్టికి తీసుకువస్తున్నామని, కూటమి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ప్రయత్నాలు చేసినప్పటికీ, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) కేంద్ర జాబితాలో చేర్చడంలో జాప్యం జరుగుతోందని వివరించారు. దీనికి మంత్రి స్పందిస్తూ. కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయమై సానుకూలంగా ఉందని, త్వరలోనే న్యా యం జరుగుతుందని హామీ ఇచ్చారు. ధర్తీ ఆబ జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ (డిఎజెజియుఎ) పథకాన్ని దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఇంప్లిమెంట్ చేయాలని, ఈ పథకం అమలు చేయడం ద్వారా వారి గ్రామాల్లో ఇన్‌స్ట్రక్చర్, రోడ్డు కనెక్టివిటీ, టెలి కమ్యునికేషన్, స్కూల్, అంగన్‌వాడీ సెంటర్, హెల్త్ సెంటర్స్, నీటి వసతి అనేక సౌకర్యాలు అందుతాయని, తద్వారా గ్రామాల అభివృద్ధి చెంది, గిరిజన ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు. ఈ పథకం ఇండియాలో ఎస్‌టి గ్రామలు ఎంపిక చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో 18 జిల్లాలో 878 గ్రామాల్లో, 6.55 లోల ప్రజలకు ఉపయోగపడుతుందని వివరించారు.

# వసతిగృహాల నిర్మాణ, మరమ్మతు పనులు సంక్రాంతిలోపు పూర్తి చేయాలి

**- వసతి గృహాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

వసతి గృహాల నిర్మాణ, మరమ్మతు పనులు వచ్చే సంక్రాంతిలోపు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం పాఠశాల విద్యా శాఖకు సంబంధించిన విద్యా, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11 సాంఘిక సంక్షేమశాఖ పరిధిలోని హాస్టళ్లకు డిస్టిక్ మినరల్ ఫుడ్ ద్వారా జిల్లాకు కోటి 12 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని దీనికి సంబంధించి పది హాస్టళ్లల్లో పనులు పూర్తి చేయడం జరిగిందని మిగిలిన ఒకటి కూడా పూర్తి చేసి అధికార ప్రజాప్రతినిధులతో ప్రారంభోత్సవం గావించాలన్నారు. ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన 5 కోట్ల 70 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని, వాటిని ఏపిఇడబ్ల్యుఐడిసి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఏజెన్సీ ద్వారా 36 హాస్టళ్లకు సంబంధించి పనులన్నీ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని, వసతి గృహాల వద్ద నిఘా ఏర్పాట్లలో భాగంగా సిసి కెమెరాలకు ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని, వాటిని త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

అలాగే జిల్లా పరిషత్ నుండి కేటాయించిన నిధులను జిల్లాలోని 8 నియోజకవర్గాలకు సమాన నిష్పత్తిలో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కేటాయించి వసతి గృహాల్లో ప్రాముఖ్యత కలిగిన పనులను గుర్తించి వాటిని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో ట్యూటర్లను రెండు వారాల్లోపు నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ సంబంధించిన పనులన్నీ సంక్రాంతిలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యా అనుబంధ శాఖలు మనకున్నటువంటి అన్ని శాఖల కంటే చాలా ముఖ్యమైనది ప్రాముఖ్యమైందని కావునా ప్రతి ఒక్క అధికారి కూడా చిత్తశుద్ధితో పనిచేయాలని ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా వారిపై కఠిన చర్యలు వుంటాయని, దీనిని ప్రతి ఒక్కరూ గమనించాలని అధికారులకు తెలియచేశారు.

ప్రతి ఒక్క అధికారి కూడా క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి సమస్యలను గుర్తించి వాటిని అధికమించేందుకు ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి ప్రతాప్‌సూర్యనారాయణరెడ్డి, ఏపిఎం నాగరాజు, జిల్లా ఉపాధి కల్పన అధికారిని కళ్యాణి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జిల్లా అధికారి రామసుబ్బారెడ్డి, బిసి వెల్ఫేర్, డిటిడబ్ల్యుఒ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలకు రక్షణ లేదు

**- సూపర్ సిక్స్ అటకెక్కాయి - అన్నం పెట్టే రైతును విస్మరించారు**

**- మంత్రి సవిత ఫ్యామిలీ దందాలపై ఓపెన్ చాలెంజ్**

**- చాలకూరు వైసిపి ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్

**సోమందేపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలోని అన్ని వర్గాల మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వైసిపి మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఎద్దేవ చేశారు. మంగళవారం మండల పరిధిలోని చల్లపల్లి గ్రామంలో వైసీపీ నేత బాబుల్ రెడ్డి స్వగృహం వద్ద జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నియంత పాలన కొనసాగుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో సుమారు 2.70 లక్షలు కోట్లు సంక్షేమ పథకాల లబ్ధి ప్రజలకు అందించడం జరుగగా నేడు అవన్నీ అటాక్ ఎక్కాయి అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు తో గద్దనెక్కిన కూటమి ప్రభుత్వం వాటి అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. అందులో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా, విద్యార్థుల కుటుంబాలకు 20000 సాయం, రైతులకు 20వేల సాయం ఆరు నెలలు గడిచిన ఇప్పటివరకు అమ లుకు నోచుకోలేదు అన్నారు. మద్యం బ్రాండ్ల పై రేట్లు తగ్గించి సర్కారు ఆదాయాన్ని పెంచుకున్నారన్నారు. విచ్చలవిడిగా ఇసుక తోలు తున్నారన్నారు. మట్టి మాఫియా రాష్ట్రంలో పెట్రేగి పోయిందన్నారు . వందేళ్ళ చరిత్రలో కనివిని ఎరిగిన రీతిలో రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు పెట్రేగిపోయాయన్నారు. జగన్ జైలుకు పంపించడమే లక్ష్యంగాకూటమి సర్కారు పనిచేస్తుందన్నారు. సంక్షేమాలకు ఆధ్యుడైన జగన్ను ఎవరు ఏమీ చేయలేరన్నారు. 2017లో జమిలి ఎన్నికలు వస్తే వైకాపా అఖండ విజయం సాధించడం తధ్యమన్నారు. 2029 ఎన్నికలలో 175కు 175సీటు వైకాపాకు వస్తాయనిజగన్ మరో మారు ముఖ్యమంత్రి కావడం తధ్యమన్నారు. అనంతరం చల్లాపల్లి గ్రామ కమిటీని ప్రకటించారు. కార్యక్రమంలో వైకాపా పెద్దలు బాబుల్ రెడ్డి, జడ్పిటిసి డిసి అశోక్, మండల కన్వీనర్ గజేంద్ర, రాష్ట్ర ఎస్సీ సెల్ సమన్వయకర్త చల్లపల్లి ఈశ్వర్, చల్లాపల్లి సర్పంచ్ దాము తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన వైసిపి కార్యకర్తలు

# శ్రీ సత్య సాయి జిల్లాలో 13 న వైసిపి ర్యాలీ సక్సెస్ కు గట్టి ప్రయత్నాలు

**- సన్నాహాల్లో ఉష శ్రీ చరణ్ - ఫీల్డ్ కి వెళ్తూ కమిటీలు వేసేందుకు ప్రయత్నాలు**

**అనంతపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**

మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఒకవైపు మండల, గ్రామ కమిటీలు వేస్తూ మరోవైపు నియోజకవర్గంలో అసమ్మతి వాదులతో పోరాటం చేస్తూ ముందుకు వెళ్తోంది. పెనుకొండ తో పాటు ఇతర నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీ కార్యకర్తలను కలుసుకునేందుకు ప్రయత్నాలు ఈనెల 13వ తేదీన శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఎమ్మెల్యే దిద్దికుంట శ్రీధర్ రెడ్డి ఇంటి వద్ద నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులతో ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి కలెక్టర్ కు రైతు సమస్యలపై వినతి పత్రం ఇవ్వనున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో హిందూపురం, మడకశిర, కదిరి వైసీపీ సమన్వయకర్తలు పాల్గొనే అవకాశం ధర్మవరం, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్తలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలియ వచ్చింది. అయితే ఆయా నియోజకవర్గాల నుంచి మండల స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది. ఇది ఉండగా శ్రీ సత్య సాయి జిల్లాలో పార్టీ బలోపేతానికి ఉషశ్రీ చరణ్ సన్నాహాలు చేస్తోంది అని, అవకాశం దొరికినప్పుడల్లా ఫీల్డ్ కి వెళ్లి కార్యకర్తలకు భరోసా ఇస్తోంది అని అభిప్రాయము కూడా ఉంది.. ఒకానొక



మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్

సమయంలో పోలీస్ స్టేషన్ కూడా వెళ్లి తమ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించిన సంఘటనలు కూడా ఉన్నాయి. పెనుగొండ, హిందూపురం, మడకశిర, పుట్టపర్తి నియోజకవర్గాల్లో పార్టీ జిల్లా అధ్యక్షులు హోదాల్లో ఉషశ్రీ చరణ్ కొద్దిమేర పర్యటించి కార్యకర్తలు కొలుసుకొన్నట్లు సమాచారం.. ఇంట గెలిచి రచ్చ గెలవాలని సామెత తరహాలో పార్టీ సమన్వయకర్తగా ఉన్న పెనుగొండ నియోజకవర్గం లో పట్టు కోసం ఉషశ్రీ చరణ్ యత్నిస్తోంది. పెనుకొండ నియోజకవర్గంలో మాజీ మంత్రి శంకర్ నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. పట్టు కోసం ఇద్దరు నేతల వర్గీయులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవల శంకర్ నారాయణ వర్గానికి చెందిన ముగ్గురు నాయకులను వైసీపీ అధిష్టాన వర్గం సస్పెండ్ చేయడం చర్చనీయాంశమైంది. ఈ సంఘటన తర్వాత అక్కడ గ్రూపు రాజకీయాలు చల్లబడ్డాయి. ఇదిలా ఉండగా పార్టీ బలోపేతం కోసం మండల కమిటీలు, గ్రామ కమిటీలు వేసేందుకు ఉషశ్రీ చరణ్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. నేరుగా కొన్ని మండలాలకి వెళ్లి నాయకులతో చర్చించి కమిటీలు వేస్తోంది.. శ్రీ సత్య సాయి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఉషశ్రీ చరణ్ తిరిగి పార్టీ నాయకులతో కలిసి పనిచేయాలని ఆలోచనలో ఉంది. శ్రీ సత్యసాయి జిల్లాలో పుట్టపర్తి, కదిరి, హిందూపురం, ధర్మవరం, మడకశిర, పెనుకొండ, రాప్తాడు నియోజక వర్గాలు ఉన్నాయి.. ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తలు , పార్టీ జిల్లా అధ్యక్షురాలు కలిసి ఏ మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తారన్నది వేచి చూడాలి.. ఇప్పటికీ ఎమ్మెల్యేలుగా ఫీలయ్యే వాళ్ళు కొందరు నియోజకవర్గంలో ఉన్నారు. ఎన్నికల్లో ఓడిన కొందరికి బలుపు తగ్గలేదని , అందుకే నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని విమర్శలు ఉన్నాయి. డిసెంబరు, జనవరి నెలలో మూడు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు వైసీపీ అధిష్టాన వర్గం ప్రణాళిక రూపొందించింది. ఈ కార్యక్రమంలో ఏ మేరకు నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు పాల్గొంటారు అన్నది వేచి చూడాలి.

# అన్నదాతకు అండగా నిలుస్తాం

**- ఆదుకునే వరకు పోరాటాన్ని కొనసాగిస్తాం**

**- ర్యాలీ పోస్టర్ల ఆవిష్కరణలో వైసీపీ ముఖ్య నేతలు**



పోస్టర్లు విడుదల చేస్తున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు, ముఖ్య నేతలు

**అనంతపురం సిటీ, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

అన్నదాతకు అండగా వైఎస్ఆర్‌సిపి అండగానిలుస్తుందని, రైతాంగాన్నిఆదుకునే వరకు కూటమి సర్కారుపై వైసీపీ పోరాడుతుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ఈ నెల 13న నిర్వహించనున్న ర్యాలీ కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేసే కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్లు జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం విడుదల చేశారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పలు నియోజకవర్గాల సమన్వయ కర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వర్‌రెడ్డి, వీరాంజినేయులు, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, నగర మేయర్ వసీం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్లు వారు ఆవిష్కరించి రైతులకు మద్దతుగా నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలంటూ పిలుపునిచ్చారు. ఈ సంరదర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడి సాయం రూ.20వేలు చెల్లించాలని, వరి, వేరుశనగ, మొక్కజొన్న, ఇతర పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని దళారి వ్యవస్థను తొలగించాలని తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమలెక్కలతో రైతులను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని, ఉచిత పంటల భీమాను పునరుద్ధరించాలని రైతులపై అదనపు భారం మోపే చర్యలను మానుకోవాలన్నప్రధాన డిమాండ్లతో వైసీపీ ఆధ్వర్యంలో అన్నదాతకు అండగా వైఎస్ఆర్‌సిపి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నున్న దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించి కలెక్టరేట్ వరకు కొనసాగించి కలెక్టర్‌కు రైతు సమస్యలపై వినతిపత్రాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 13న జరగనున్న ఈ కార్యక్రమానికి జిల్లాలోని రైతులతోపాటు రైతు సంఘాలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ మెడలు వంచి రైతు సమస్యలు పరిష్కరించే దిశగా ఒత్తిడి పెంచేలా పోరాడుదామని ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన టిడిపి యాప్‌లో టాప్ పర్ఫార్మర్‌గా నిలిచిన ముగ్గురు అర్బన్‌నాయకులు

**- ప్రశంసా పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి - టాప్ పర్ఫార్మర్లుగా నిలిచిన సరిపూటి రమణ, మంజునాథ్ రాయల్, దూదేకుల దాదాపీర్**

**- ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన**



టాప్ పర్ఫార్మర్లను అభినందిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

మన టిడిపి యాప్ ద్వారా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధికార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు నాయకులు మన టిడిపి యాప్ టాప్ ఫర్ఫార్మర్లుగా నలిచారు. వీరిలో సరిపూటి రమణ, మంజునాథ్‌రాయల్, దూదేకుల దాదాపీర్ ఉన్నారు. వీరికి పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రశంసా పత్రాలు వచ్చాయి. వీటిని అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వారికి అందజేశారు. పార్టీ కోసం వారు చేసిన సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనేక మంది నాయకులు, కార్యకర్తల కష్టం ఫలితంగా పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అయితే ఇక్కడితోనే మన బాధ్యత పూర్తి కాలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మనం చేస్తున్న అభివృద్ధి సంక్షేమకార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అలాగే మన ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని కూడా మన టిడిపి యాప్ ద్వారా తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మన టిడిపి యాప్‌ను వినియోగించేలా చూడాలని, ఎప్పటికప్పుడు మనం చేస్తున్న కార్యక్రమాలను అందులో పోస్ట్ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, రజక కార్పోరేషన్ డైరెక్టర్ పరమేష్, టిడిపి నగర అధికార ప్రతినిది గోళ్ల సుధాకర్ నాయుడు, టిడిపి నాయకులు ఈడిగ నాగభూషణం, నెట్టెం బాలకృష్ణ, తలారి పోతులయ్య, కిషోర్, తమ్మినేని శ్రీవర్దన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరకొర వేతన చెల్లింపులోను నిర్లక్ష్యమే

రాయదుర్గం,డిసెంబర్ 10 ప్రభాతవార్త:


ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికుల ప్రభుత్వం చెల్లించే అరకొర వేతనం చెల్లించడం లోను నిర్లక్ష్యం చేస్తే కార్మికులు తమ కుటుంబాలను ఏలా పోషించుకోంటారని సిఐటియు జిల్లా సహయ కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం తెల్లవారు జామున పాత మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి రెండు గంటల పాటు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాయదుర్గం పురపాలక సంఘంలో పనిచేస్తున కార్మికులకు ప్రతినెల వేతనాలు సక్రమాంగా అదించడంలేదని దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటునట్లు తెలిపారు. గత అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనం కూడ రెండు నెలలు గడుస్తున్న నేటికి వేతనాలు కార్మికుల ఖాతలో జమ కాకపోవడం భాదాకరం అన్నారు. కార్మికులకు ఇచ్చే ఆరకొర వేతనం కూడా సక్రమాంగా చేతికి అందకపోతే ఏలాఅన్నారు. ఇంజనీరింగ్ కార్మికుల జీవో నెంబర్ 36 ప్రకారం కనీస వేతనం 21వేలు అందించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా మున్సినల్కమిషనర్ స్పందిస్తు బకాయిపడ్డ రెండునెలల వేతనాన్ని కార్మికుల ఖాతలో జమ కావడం జరుగుతుందని హామి ఇవ్వడందో కార్మికులు ధర్నాను విరమించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్వర్కర్స్ యునియన్ నాయకులు రాము,తిప్పేస్వామి, మల్లేష్,ఆదిలక్ష్మి, వన్నూర్స్వామి, ఇంజనియర్ వర్కర్స్ యునియన్ ఆధ్యక్షులు తిప్పేరుద్ర, నరసింహులు పాల్గొన్నారు.

## హాకీలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన శ్రీ చైతన్య టెక్నో విద్యార్థులు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

అనంతపురం ఆర్.డి.టి స్టేడియం లో నిర్వహించిన హాకీ టోర్నమెంట్లో అండర్ 10 విభాగం లో పూజిత మరియు సిమ్రాన్ అండర్ 8 విభాగంలో లావిన్ రాఘవ్, హర్షిత ప్రీతం మరియు విభూ వీరు మిక్స్ జెండర్ ఫెస్టివల్ గేమ్లో విన్నర్స్ మంరియు రన్నర్స్ గా గెలుపొందారు. హాకీలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్, డీన్ తిప్పారెడ్డి, ఇన్చార్జ్ లీలావతి,హేమలత, పీఈటీలుఅవోక్,హరి అభినందనలు తెలిపారు.

## కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే డెంగ్యూ వ్యాధి నుండి రక్షణ పొందవచ్చు

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:


అవగాహన కల్పిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్

డెంగ్యూ వ్యాధి అంటేనే భయపడాల్సిన అవపరం తేదని కేవలము కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల డెంగ్యూ నుండఇ రక్షణ పొందవచ్చుని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. ఆవుల దట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కదరం పల్లి గ్రామంలో దోమల నివారణ కై చర్యలు తీసుకోవడం జరిగింది మరియు దోమ పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఏడిస్ ఈజిప్టి దోమ కాటు వల్ల కల్గించే దోమ మంచి నీటిలో పెరుగుతుందని, పగటిపూట కుడుతుందని కావున పగటి పూట కూడా పిల్లలకు శరీరం పూర్తిగా కవర్ అయ్యేవిధంగా చూసుకోవాలని, వారానికి ఒకసారి నీటి నిల్వలు పారబోసి ఆరబెట్టుకొని మూతలు ఉంచుకోవాలని సూచించారు. అనంతపురము లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మాత్రమే అత్యంత ఖరీదైన ఎలీషా పరీక్షల ద్వారా డెంగ్యూ నిర్ధరణ జరుగుతుందని తెలిపారు. సాధారణంగా డెంగ్యూ సంక్రమణ తర్వాత నాలుగు రోజుల నుండి ఆరు రోజుల నుండి లక్షణాలు ప్రారంభమవుతాయని మరియు 10 రోజుల వరకు ఉంటాయని, అకస్మిక అధిక జ్వరం (105 డిగ్రీలు) తీవ్రమైన తలనొప్పి, కళ్ళు వెనక నొప్పి, అలసట వికారం, చర్మంపై దద్దుర్లు, ఇది జ్వరం ప్రారంభమైన రెండు నుండి ఐదు రోజుల తర్వాత కనిపిస్తుంది తేలిక పాటి రక్తస్రావం కనిపిస్తాయి. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ పర్యవేక్షణలో చికిత్స తీసుకోవాలి, ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎమ్ కొల్లక్క, హెల్త్ అసిస్టెంట్ నరసింహ, ఆసా కార్యకర్త గీత పాల్గొన్నారు.

## ఘణంగా ఆర్సీపీ పార్టీ ఆవిష్కరణ దినోత్సవం

గుమ్మగట్ట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:


జెండా ఆవిష్కణ చేస్తున్న ఆర్.సీ.పీ పార్టీ నాయకులు

మండల కేంద్రం లో మంగళవారం ఆర్సీపీ పార్టీ నాయకులు పార్టీ ఆవిష్కరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఆర్సీపీ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎస్సీ ఆంజినేయులు పార్టీ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్సీపీ పార్టీని కడపలో రవిశంకర్రెడ్డి స్థాపించారని, ఈ పార్టీ 9 సంవత్సరాలు పూర్తిచేసుకొన్న సందర్భంగా ఆవిష్కరణ దినోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. పార్టీ ఆవిష్కరించినప్పటినుండి అనేక పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతోందని, మునుముందుకూడా మరిన్ని పోరాటాలకు రూపకల్పన చేసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నగేష్, తిమ్మప్ప, నాగరాజు, రామచంద్ర, ఆంజినేయులు, ఈరన్నస్వామి, హనుమంతప్ప, నాగరాజు, మంజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా సభ్యత్వ నమోదు

కణేకల్లు, డిసెంబర్ 10 ప్రభాతవార్త:


సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు.

మండల కేంద్రంలోని 132వ బూత్ ఇన్ఛార్జ్ ఫకృద్దీన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం విస్తృతంగా సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం పార్టీ సభ్యులకు తెలుగుదేశం పార్టీ కల్పిస్తున్న ఇన్సూరెన్స్కు కార్యకర్తలకు అండగా ఉంటూ వారి అభివృద్ధికి తోర్పడుతుందని ఫకృద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి కోరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కును అమ్మాయిలు వినియోగించుకోవాలి

హిందూపురం డిసెంబర్ 10 ప్రభాతవార్త

విద్యాహక్కు చట్టాన్ని అమ్మాయిలు వినియోగించుకొని తద్వారా ఏ రంగంలోనూ తాము తక్కువ కాదని నిరూపించాలని శ్రీ బాలాజీ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రప్ప పిలుపునిచ్చారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక కళాశాలలో ఏర్పాటుచేసిన సెమినార్ లో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కిందట సతీ సహగమనంతో మహిళలు మూఢనమ్మకంతో ప్రాణాలు కోల్పోయే వారిని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ద్వారానే చైతన్యం లభిస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ గోపాలకృష్ణ, అధ్యాపకులు రాజు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు ప్రియాంక, శ్వేత, రమణ, రాజు, విద్యార్థినిలు గౌతమి, వసంత తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా చన్న మల్లప్ప స్వామి జాతర

బ్రహ్మసముద్రం డిసెంబర్ 10 ప్రభాతవార్త


చనమల్లప్ప స్వామి ఊరేగింపు దృశ్యం

మండల పరిధిలోని సుగేపల్లి గ్రామంలో అరుణమల్లప్ప స్వామి జాతర సోమవారం కన్నుల పండుగగా సాగింది. సోమవారం విశేష పూజ కార్యక్రమం నిర్వహించారు అనంతరం రాత్రి 12 గంటల సమయంలో మఠాధిపతి చెన్నమల్లప్ప స్వామి అశ్వా రథంపై ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం మేళ తాళాలు , భక్తుల కోలాహలం నడుమ స్వామి తమ పూర్వీకుల సజీవ సమాధులను దర్శించుకుని మంగళ హారతులను జరిపారు. ఈ సందర్బంగా స్వామివారిని దర్శించి జాతరను తిలకించడానికి ఆంధ్ర కర్ణాటక నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## కన్వీనర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో జన్మదిన వేడుకలు

బ్రహ్మసముద్రం డిసెంబర్ 10 ప్రభాతవార్త


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

మండల ఇంచార్జ్ ఎంపీడీవో నంద కిషోర్ జన్మదిన వేడుకలను మండలంలోని కోనాపురం గ్రామం లో కన్వీనర్ శ్రీరాములు స్థానిక సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో నాయకులు సినప్ప, అక్కన్న నల్లమల్ల దండు తిప్పేస్వామి హనుమంత రాయడు మల్లి తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 10 (ప్రభాతవార్త)


ఆత్మహత్యకు పాలు పాల్పడిన యువకుడు

రాయదుర్గం పట్టణ శివారులో రైల్వే స్టేషన్ సమీపము వద్ద గుర్తు తెలియని యువకుడు 25 రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికుల సమాచారం మేరకు తెలిసింది. మంగళవారం తెల్లవారుజామున బళ్లారి రోడ్డు రైల్వే ట్రాక్ పై పడి ఉన్న మృతదేహాన్ని గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారాన్ని ఇచ్చారు. దీంతో రైల్వే పోలీసులు ఆ యువకుడి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. ఆ యువకుడు అర్ధరాత్రి సమయంలో రైలు కింద పడి ఉంటాడని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. యువకుడి ఆచూకీ తెలిస్తే సమాచారం అందించాలని రైల్వే ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి తెలియజేశారు.

## నూతన రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఈఓఆర్డి

కంబదూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త


రోడ్ల పనులను పరిశీలిస్తున్న ఈఓఆర్డి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ పల్లె పండుగ నిధుల కింద కంబదూరు మండల కేంద్రంలోని కోటవీధిలో నూతనంగా రోడ్ల నిర్మాణం చేపడుతున్న పనులను ఈఓఆర్డి గూడన్న మంగళవారం పరిశీలించారు. ప్రజలకు సౌకర్యవంతంగా రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అదే విధంగా డ్రైనేజీ వ్యవస్థపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. మొత్తం మండల వ్యాప్తంగా 60 రోడ్ల నిర్మాణానికి రూ.3 కోట్ల 40లక్షలు నిధులు విడుదలైనట్లు మండల పరిషత్ అధికారులు వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

డి.హీరేహాళ్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:


రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకులు

మోటారు సైకిల్ అదుపుతప్పిన ఘటనలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకోగా ఒకరికి స్వల్పగాయాలు కాగా మరొక్కరు తీవ్రంగా గాయపడినట్లు ఎస్సై గురుప్రసాద్రెడ్డి తెలిపారు. ఎస్సై అందించిన వివరాల మేరకు మంగళవారం సాయంకాలం బొమ్మనహాళ్ మండల కేంద్రం నుండి డి.హీరేహాళ్ మండల కేంద్రంకు బొమ్మనహాళ్కు చెందిన యువకులు ఇమ్రాన్, శేఖర్ ఇద్దరు ద్విచక్ర వాహనంపై వస్తుండగా అదుపుత ప్పినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రమాదం మార్గమధ్యంలోని హీర్దేహాళ్ గ్రామసమీపంలో మలుపువద్ద ద్విచక్రవాహనంను అదుపుచేయలేక రోడ్డు మీద నుండి పొలంలోకి దూసుకెళ్లిందన్నారు. ఈఘటనలో ఇమ్రాన్ స్వల్పగాయాలతో బయట పడగా శేఖర్కు తీవ్ర గాయాలు కాగా స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్లో బళ్లారి విమ్స్కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సంఘటనకు స్పందించిన ఎస్సై వెంటనే జేసిబి యజమాని మాకాసి వెంకటేశులతో చర్చించి ఆయన చేయూతతో ఆగ్రామ యువకుల సహకారంతో ప్రమాద స్థలంలో మలుపులు రోడ్డుకుఇరువైపులా ఉన్నకంచెట్లను తొలగించి ఎదురెదురు వాహనాలు కనిపించేలాచేశారు. దీంతో గ్రామస్థులు,పలువురు ప్రయాణికులు ఎస్సైకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు.


జేసిబితో కంపచెట్లను తొలగిస్తున్న దృశ్యం

## వార్డులకు ఇన్చార్జిల నియామకం

- పార్టీ బలోపేతం చేయండి - వైసిపి ఇన్చార్జ్ దీపికా వేణు

హిందూపురం డిసెంబర్ 10 ప్రభాతవార్త


వివరాలు వెల్లడిస్తున్న ఇంచార్చ్ దీపిక

ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు కొందరు అధికార తెలుగుదేశం పార్టీలోకి జంప్ చేయడంతో వారి స్థానం లో అ వార్డులకు పార్టీ ఇన్చార్జ్ లను నియమిస్తూ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం జాబితా విడుదల చేశారు. ఇన్చార్జిలుగా నియమితులైన వారు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలని ఆమె సూచించారు. వార్డు ఇన్చార్జిల వివరాలు వరుసగా.. 1వ వార్డు వివేకానంద రెడ్డి పృథ్వీరాజ్ సాంబశివ, 5 వ వార్డుఅసిఫ్ ఖాన్, 7 వార్డుఎం. అయూబ్ బేగ్, 9 వార్డువి.బి. జయచంద్ర, నాగరాజు, 11 వార్డుడిష్ చాంద్, 12 వార్డుసాహెరా భాను, 13 వార్డు శబరీష్ రెడ్డి, కురుబ శ్రీనాథ్, 16 వార్డు ఎస్.ఎం. ఫారుక్, 18 వార్డుమనోజ్(మింటూ), 19 వార్డుజి. తిమ్మారెడ్డి, 21 వార్డు న్యాత రెడ్డి, 22 వార్డుహరీస్ ఖాన్, 23 వార్డుషేక్ షబ్బీర్, 25 వార్డుఎస్. దాదు, 27 వార్డు నవీన్, నరసింహులు, 32 వార్డుహుమయూన్, 34 వార్డునౌషద్, 36 వార్డురామకృష్ణరెడ్డి.

## మున్సిపల్ కార్మికుల ర్యాలీ

హిందూపురం టౌన్ డిసెంబరు 10 ప్రభాతవార్త


ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

వేతనాలతో పాటు ఇతర డిమాండ్ల సాధన కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఔట్సోర్సింగ్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పట్టారు ఈ మేరకు సోమవారం హిందూపురంలో మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ విభాగం కార్మికులు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన రిలే దీక్ష వద్ద కార్మికులు మాట్లాడుతూ కీలకమైన నీటి సరఫరా, వీధిలైట్లు, మొదలగు వాటిని తామే నిర్వహిస్తున్నామని అయినా మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులకు గతంలో జీతాలు పెంచి తమను నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు కొద్దిరోజుల క్రితం ప్రభుత్వం వద్ద తమ డిమాండ్లు తెలిపినప్పటికీ స్పందన లేకపోవడంతో తప్పనిసరిగా సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పాలవాయి గ్రామంలోప్రజా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త


రాస్తా వివాదమును అప్పటికి అప్పుడే పరిష్కరించిన తహసిల్దార్ భాస్కర్

మండల పరిధిలోని పాలవాయి గ్రామం నందు తహసీల్దార్ భాస్కర్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సుల గ్రామసభను మంగళవారం రోజున నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజలందరూ భూ మరియు ఇతర సమస్యల ను పరిష్కార దిశగా ముందుకు తీసుకురావాలని సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సు నిర్వహించామని తెలియజేసారు. ఈ సందర్భంగా భూ మరియు ఇతర సమస్యలను అర్జీలను ద్వారా స్వీకరించడం జరిగినది .అనంతరం పాలవాయి గ్రామంలోని రాస్తా చాలా రోజులుగా నల్లప్ప అనే వ్యక్తికి అంజినమ్మ లకు రస్తా వివాదం ను తహసిల్దార్ భాస్కర్ కి నల్లప్ప పిర్యాదు చేయడంతో రస్తా వివాదం ను అప్పటి కప్పుడే తహసీల్దార్ భాస్కర్ వెళ్లి ఇరువురితో మాట్లాడి రస్తా కు అడ్డంగా వేసిన కట్టెలు తదితర వాటిని తీసి వేయించారు. దింతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమలో ఎంపీడీవో రామచంద్ర స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి నర్సయ్య విలేజ్ సెక్రెటరీ వీఆర్వో శోభ, సర్పంచ్ నాగరత్నమ్మ మాజీ సర్పంచ్ డీకే రామంజి డీలర్ ఓబయ్య గ్రామంలోని పెద్దలు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీరంగ పురం గ్రామంలో రెవెన్యూ సదస్సు

బెలుగుప్ప, డిసెంబర్ 10 ప్రభాతవార్త


మాట్లాడుతున్న తహశీల్దారు షర్మిల

మండల పరిది లో శ్రీరంగపురం గ్రామంలో తహశీల్దారుషర్మిల ఆధ్వర్యంలో రెవెన్యూ రైతుల సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో రైతులకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు ఆన్లైన్లో లేకపోయినా, భూమి కొలతలు, భూ సర్వేలు, రీ సర్వే చేసిన వాటిలో చేర్పులు, మార్పులు ఉన్నట్లైతే వాటిని మేము పరిష్కరిస్తామని రైతులకు తెలియజేశారు. రైతులు కూడా తమ సమస్యలను అర్జీ రూపంలో అందించాలని తహశీల్దారు తెలిపారు. అందులో భాగంగా గ్రామంలో కలియతిరుగుతూ ఏమైనా సమస్యలు ఉన్నా వెంటనే తెలియజేయాలని కోరారు. అనంతరం .ప్రతి రైతుకు చెందిన ఆర్టిజియస్.గ్రీవెన్స్ పోలార్డ్లో ఆన్లైన్లో నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిప్పేస్వామి, పంచాయితీ కార్యదర్శి శ్రీరాములు, ఆర్ఐ రమాదేవి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు

కుందుర్పి, డిసెంబర్ 10 ప్రభాతవార్త


రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్న దృశ్యం

కుందుర్పి మండల పరిధిలో అప్పులేపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు అప్పులేపల్లి గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సు కలెక్టర్ ఆదేశాల మేరకు జరపబడినది కుందుర్పి రెవెన్యూ అధికారులు తహశీల్దారు శ్రీనివాసులు, ఎండోమెంట్ దేవాదాయ శాఖ ఈశ్వర్రెడ్డి గ్రామ ప్రజల సమస్యలను భూమికి సంబంధించిన రైతులను మర్యాద పూర్వకంగా పలకరించి వారి ధర సమస్యలను తెలుసుకొని అర్జీ రూపంలో రైతుల నుంచి వినతిపత్రం అందుకొన్న రైతుల నుంచి రెవెన్యూ భూములు సంబంధించిన 52 అర్జీలు వచ్చాయని కుందుర్పి తహశీల్దారు శ్రీనివాసులు తెలిపారు.

## ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యం..


రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తెదేపా మండల కన్వీనర్.

డి.హిరేహాళ్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

ప్రజల, ప్రభుత్వ ఆస్తుల రక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెదేపా మండల ఉండాల హనుమంత రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని దొడగట్ట గ్రామంలో తహసీల్దార్ అనిల్ కుమార్, డి ఎల్ డి ఓ, ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు సర్పంచు బోయ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఇతర శాఖల అధికారులతో కలిసి రెవెన్యూ సదస్సు విర్వహించారు. ఈ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తూ


రెవెన్యూ సదస్సుల్లో మాట్లాడుతున్న తహసీల్దార్ అనిల్ కుమార్.

రైతులు, ప్రభుత్వ భూములు కబ్జాల కోసం చీకటి జీవో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను తెచ్చి భూములకు రక్షణ లేకుండా చేసిందని ఆయన విమర్శించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు ఏర్పాటైన కూటవమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు రెండవ సంతకం చేసి ఆ నల్ల జీవోను రద్దుచేసి భూములకు రక్షణ కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే రైతులు ఎంతో ఆనందంగా చూసుకునే భూమి రైతు చేజారకూడదని గత ప్రభుత్వం భూ రీ సర్వే ద్వారా జరిపిన అవకతవకలను సరిదిద్దేందుకు రైతుల చెంతకే అధికారులను పంపి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు తాము కోల్పోయిన భూములకు సంబంధించిన సమస్యను అర్జీల ద్వారా అధికారులకు విన్నవించుకోవాలని ఆ సమస్యను అధికారులకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తారని ఆయన సభకు హాజరైన ప్రజలకు సూచించారు. ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపమైన చర్యలు తప్పవని గ్రామ కంఠం భూమిలో అర్హులైన వారికి తక్షణం నివాస స్థలాలకు పట్టాలు మంజూరు చేస్తామని రాజకీయాల అందరూ సహకరించి అర్హులకు సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. దేవాదాయ శాఖ అధికారి దీపక్ మాట్లాడుతూ ఎండోమెంట్ భూములను, పట్టాలు ఇచ్చేందుకు గాని, నివేశస్థలాల మంజూరుకు అవకాశం లేదని ఒకవేళ అలా చేయాలనుకుంటే దేవాదాయ శాఖ కమీషనర్ ద్వారా ఉత్తర్వులు పొందాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. దేవుళ్ళ ఆలనా పాలనకు అప్పట్లో భూములు కేటాయించడం జరిగిందని వాటి ద్వారా వచ్చే ఆదాయంతో అర్చకులకు కొంత గౌరవ వేతనం ఇస్తూ దేవుళ్ళ సంరక్షణకు ధూప దీప నైవేద్యం కొరకు నివియోగించేలా చట్టాలు పొందపరచాలని తెలిపారు. ఈ సందర్బంగా దోడగట్ట రైతులు, ప్రజలు తెదేపా నాయకుడు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ఛైర్మన్ రామాంజినేయులు ఆధ్వర్యంలో భూమి సమస్య, నీవేశ స్థలాల కోసం వినతి పత్రాలు ఇవ్వగా పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దార్ వారికి హామీ ఇచ్చారు. ఈ సదస్సులో ఎంపీడీఓ దాస్ నాయక్, డి.టి బసవ కుమార్, ఎంపీఈఓ తిప్పేస్వామీ, వీఆర్వో ఎద్దుల రఘునాథ్, వీఆర్ఏలు జటంగి చిదానందా, గ్రామ పెద్దలు పెద్ద ఆంజనేయులు బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా గురించి అవగాహన కల్పిస్తున్న మండల కార్యదర్శి

శెట్టూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త


జాబ్ మేళా గురించి అవగాహన కల్పిస్తున్నమండల కార్యదర్శి

లక్ష్మంపల్లి గ్రామంలో గ్రామ యువకులు అందరికీ, జనసేన మండల కార్యదర్శి ఎం.లక్ష్మణ్ యువకులకి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువతి యువకుల కోసం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ మెగా జాబ్ మేళాలో పాల్గొని, ఉద్యోగాలు సంపాదించుకోవాలని ఈ సదావకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## ఆర్థిక నేరస్థుడు మోడీ బినామీ అదానీని తక్షణం అరెస్టు చేయాలి. సిపిఐ

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:


సర్కిల్లో నిరసన తెలియజేస్తున్న సిపిఐ నాయకులు

లక్ష కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేసిన ఆర్థిక నేరస్తుడు మోడీ బినామీ అదాని నీ తక్షణమే అరెస్టు చేసి రిమాండ్కు పంపాలని సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విదానాలను నిరసిస్తూ డిమాండ్ డే పాటించాలని సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు మంగళవారం కళ్యాణదుర్గంలో టీ సర్కిల్ నందు అదాని రాక్షశ భూతాని చైన్లతో బంధించి నినాదాలతో ఊరేగిస్తూ సిపిఐ నాయకులు రిమాండ్కు తరలించారు. ఈ సందర్బంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ అదాని మీద జాయింట్ పార్లమెంటరీ కమిటి కమిటి వేసి విచారించాలని డిమాండ్ చేశారు. అదాని గ్రీన్ ఎనర్జీ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ఆరువేల మూడువందల కోట్ల పెట్టుబడులు సేకరించిందని, ఇందులో భాగంగా అమెరికాలో రూ.1500కోట్లు సేకరించిందని, భారత దేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఆ సంస్థ లంచాలు ఇచ్చిందని, అందులో ఆనాటి ఏపీ ముఖ్యమంత్రికి రూ.1750కోట్లు ఇచ్చినట్లు ఆరోపిస్తూ ఆదేశ ఫారిన్ కర్పొటెడ్ యాక్టు ప్రకారం అమెరికాలో కేసు బుక్చేసి వారెంటు జారీ చేసిందన్నారు. లంచాలతో లక్షల కోట్ల ప్రజా ధనాన్ని లూటీచేసే ఒప్పందాలు చేసుకున్న అదాని నీ తక్షణం అరెస్టు చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రధాని గ్రీన్ ఎనర్జీ 25సంవత్సరాలకు లక్ష కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేయడానికి ఒప్పందం చేసుకున్నదని కూటమి ప్రభుత్వం అదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని తక్షణం రద్దుచేసి ప్రజలపై మోపిన వేల కోట్ల రూపాయలు ట్రూఅప్ విద్యుత్ చార్జీలను రద్దు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం మోడీ, అదానికి బయపడి ఒప్పందాన్ని కొనసాగించడం సిగ్గుచేటన్నారు. విద్యుత్ ఒప్పందంలో అవినీతి జరిగిందని చెప్పిన సీఎం, డిప్యూటి సీఎంలు ఎందుకు రద్దుచేయలేదో సమాదానం చెప్పాలన్నారు. మణిపూర్ హింసకు బిజెపినే కారణమని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నారు. బిజెపి 10సంవత్సరాల పాలనలో ఉద్దేశాలు సృష్టించడం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజా స్వామ్యం నిర్వీర్యం చేయడానికి జమిలీ ఎన్నికలు ముందుకు తెస్తున్నారని దూయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శులు బుడేన్, మహిళా సమైఖ్య నాయకురాలు లక్ష్మిదేవి, ఏఐటియూసి నాయకులు సల్లాఉద్దీన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీన్, శివమ్మ, హసీనా, నూరు తదితరులు పాల్గొన్నారు.

03ATP10_03ATP10.qxd 10-12-2024 PM 11:48 Page 1



# ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం ప్రభుత్వ కళాశాలకు అనుసంధానించబడిన (స్వయం ప్రతిపత్తి) గర్ల్స్ హాస్టల్‌లో, మహిళా సాధికారత విభాగం వారిచే, అధ్యక్షులు కళాశాల ప్రధానాచార్యులు డా.పి.పద్మశ్రీ, విభాగం సమన్వయ కర్త డాక్టర్ ఎం.ఎన్.బృంద ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్స వం ఘనంగా నిర్వహించారు. సమన్వయకర్త మహిళా హక్కులు మానవ హక్కులుగా నినదించినప్పుడే నేటికీ ఆచరణలో పెట్టకపోవడం శోచనీయమే. సమానత్వం, గౌరవ, మర్యాద, గృహహింస, వేధింపు, వివాహ, సమాన వేతనం లాంటి హక్కులపై అమ్మాయిలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అదే విధంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎ.నర్మద, లీగల్ కౌన్సిలర్, గృహ హింస చట్టం, ఐసిడిఎస్ బాలల, మహిళా హక్కులను ఉదహరించారు. 100, 112, 10 91, 1098 సంఖ్యల ప్రాముఖ్యతను తెలిపి, అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ ప్రజెంటేషన్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మహిళా హక్కులను నవదుర్గాశక్తిగా, పితృస్వామ్య ఆధిక్యతతో మహిళలపై శిలువ వేశారని, నాడు శ్రీకృష్ణుడు వస్త్రాలు దానం చేసి ఆడవారిని కాపాడగా, నేడు నవీన చట్టాలు యాప్‌ల రూపంలో పోలీ సువారు సాంకేతిక కృష్ణుడుగా, భ్రూణ హత్యలు, వయోలెన్స్ రూపుమాపండంటూ అమ్మా యిలు సృజనాత్మకంగా తమ మనోభావాలు చిత్రించారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులు వరుసగా మమత, చాందిని, ఆలియా, శ్రావణి, రాధ, సంధ్యా రాణి, నందిని, పూజిత, కరిష్మా గెలుపొం దారు. విభాగం సభ్యులు నాగజ్యో తిర్మయి, శ్రీదేవి, లక్ష్మి, జయలక్ష్మి, పద్మావతి, అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.


మానవ హక్కుల దినోత్సవంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ అధ్యాపకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

స్థానిక కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రాజనీ తి శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో అంత ర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకృష్ణదేవ రా య యూనివర్సిటీ న్యాయ శాఖ విశ్రాంత ఆచార్యులు పుల్లా రెడ్డి విద్యా ర్థులను ఉద్దేశిస్తూ హక్కులను ఎలా కాపాడుకోవాలి, అని మానవ హక్కులు జాతి లింగం, జాతీయత జాతి భాష మతం మరి ఏ ఇతర భాషలతో సం బంధం లేకుండా మానవులందరికీ స్వాభిమానమైన హక్కులు ఈ హక్కులలో జీవించే హక్కు, స్వేచ్ఛ బానిసత్వం నుంచి ముక్తి పొందే హక్కు హింస నుంచి స్వేచ్ఛ పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర సీనియర్ అధ్యాపకలు షఫీ మాట్లాడుతూ.. హక్కుల గూర్చి ఎప్ప టికప్పుడు తెలుసుకుంటూ హక్కుల కసం పోరాటం చేయాలని, ఆఖరికి జైలులో ఉన్న ఖైదీకి కూడా హక్కులు ఉన్నాయని తెలియజేశారు. ఈ సమావేశానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి రంగయ్య, డాక్టర్ సి.రామాం జినేయులు, అంజనరెడ్డి, తిమ్మారెడ్డి, మల్లికార్జున రావు, తదితర అధ్యాప కులతోపాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## అదానీ గ్రూప్ కంపెనీల అవినీతిపై విచారణ జరపండి
### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల,

డిసెంబర్ 10 ప్రభాతవార్త

రైతులు శాంతియుతంగా ఢిల్లీలో ర్యాలీ చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం వారిపై భాష్పవాయువు ప్రయోగించడం చాలా దారుణమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ అన్నారు. మంగళవా రం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహి ంచిన పత్రికా సమావేశంలో వారు మాటా ్లడుతూ.. ఆధానీ గ్రూప్ కంపెనీలో విద్యుత్ ఒప్పందాలపై జరిగిన కుంభకోణాలను వెలికి తీయాలని తక్షణమే జేపిసి పార్లమెంట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని, పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు మానుకోవాలని సిపిఐ జాతీయ పిలుపు మేరకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై అవినీతిని బయటికి తీయా లని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు మధు యాదవ్, మండల కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఐ నాయకులు ఆదినారాయణ, శ్రీనివాసులు, చితంబరప్ప, పెద్ద వెంకప్ప, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఐ నాయకులు


## అదానీ గ్రూప్ కంపెనీల అవినీతిపై విచారణ జరపండి
### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల,

డిసెంబర్ 10 ప్రభాతవార్త

రైతులు శాంతియుతంగా ఢిల్లీలో ర్యాలీ చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం వారిపై భాష్పవాయువు ప్రయోగించడం చాలా దారుణమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ అన్నారు. మంగళవా రం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహి ంచిన పత్రికా సమావేశంలో వారు మాటా ్లడుతూ.. ఆధానీ గ్రూప్ కంపెనీలో విద్యుత్ ఒప్పందాలపై జరిగిన కుంభకోణాలను వెలికి తీయాలని తక్షణమే జేపిసి పార్లమెంట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని, పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు మానుకోవాలని సిపిఐ జాతీయ పిలుపు మేరకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై అవినీతిని బయటికి తీయా లని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు మధు యాదవ్, మండల కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఐ నాయకులు ఆదినారాయణ, శ్రీనివాసులు, చితంబరప్ప, పెద్ద వెంకప్ప, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

## నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం

శింగనమల,

డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నాయీబ్రాహ్మణ కమ్యునిటీ హాల్లఓ మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నాయీ బ్రాహ్మణ సోదరులు తరలివ చ్చారు. అనంతరం ర్యాలీగా ఆర్టిసి బస్టాండ్ వద్దకు వెళ్లి డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ విగ్రహాకి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, నియోజకవర్గంలోని నాయీబ్రాహ్మణ సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.


అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ఘనంగా చిల్డ్రన్స్ డే

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రం మానసిక వికలాంగుల స్పందన సంస్థ చైర్మన్ చరణ్ ఆధ్వర్య ంలో మంగళవార ంచిల్డ్రన్స్‌డే సందర్భంగా ఘనంగా పిల్లతో కలిసి ఆటపాటలతో ఉత్సాహం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పాల్గొని మాట్లాడుతూ.. వికలాంగ త్వం అనేది మనిషికే కానీ మనసుకు కాదని వికలాంగులు ప్రతి వాటిలో కూడా ప్రతిభను చాటుతున్నారని ఇటువంటి వారి పట్ల కృష్ణ మాదిగ ఎన్నో పోరాటాలు చేసి ఆత్మ గౌరం రాజ్యాధికారంలో భాగస్వామ్యం పెన్షన్ల పెంపు వికలాంగుల చట్టం తదితర వాటిలో విజయం సాధించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నాగరాజు, స్కూల్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


చిల్డ్రన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## ఆకులేడులో పొలం పిలుస్తోంది

శింగనమల,

డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకులేడులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహి ంచారు. ఇందులో భాగంగా ప్రదాన మంత్రి ఫసల్ భీమా యోజన రబి 2024-25లో పప్పు శనగ రైతుకు ఈ నెల 15లోపు భీమా చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్ కుమార్ తెలిపారు. వరి కొనుగోలు కేంద్రం కల్లూరు గ్రామ సెంటర్ ద్వారా క్వింటా 2300 చొప్పున కొనుగోలు ప్రారంభించినట్లు వడ్ల తేమ శాతం 17 శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సిబ్బంది ద్వారా వెబ్ సైట్‌లో పేర్లు నమోదు చేయించుకోవాలని రాబోవు సమీప రోజుల్లో వర్ష సూచన ఉన్నందున రైతులు జాగ్రత్తలు పాటి ంచాలని, ముఖ్యంగా వరి రైతులు వడ్లను గోదాముల్లో నిల్వ ఉంచేలా తార్పా లిన్ పట్టలతో వడ్లు నానకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న ఏఓ అన్వేష్‌కుమార్

## సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై పోలింగ్ అధికారులకు శిక్షణ


మాట్లాడుతున్న తహాశీల్దారు బ్రహ్మయ్య


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పోలింగ్ అధికారులు

శింగనమల, డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహాశీల్దారు కార్యాలయంలో మంగళవారం సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై పోలింగ్ అధికారులకు తహాశీల్దారు బ్రహ్మయ్య, ఎంపిడిఓ నిర్మలాకుమారి, మైనర్ ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేంద్ర ఆధ్వర్యంలో పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలు రెండు పద్దతుల్లో జరుగుతాయని, ఒకటి ఏకగ్రీవం, రెండోది ఓటింగ్ ప్రకారం, ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి వాటర్ ట్యాక్స్ కచ్చితంగా చెల్లించి ఉండాలని, లిస్ట్‌లో ఉన్న అభ్యర్థి మాత్రమే పోటీకి అర్హుడని, ఏదైనా గుర్తింపు కార్డు ఒకటి తీసుకుని రావాలన్నారు. అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎన్నికకు ఫోరం కచ్చితంగా ఉండాలని, ఏవైనా సమస్యలు వస్తే జిల్లా కలెక్టర్‌కు నివేదికకు పంపుతామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ సాయినాథ్, డిప్యూటీ తహాశీల్దారు ప్రకాష్‌రావు, రీ సర్వే డిప్యూటీ తహాశీల్దార్ పునీత్‌కుమార్, ఏఓ ఎస్.అన్వేష్‌కుమార్, ఏపిఓ శ్రీదేవి, సీనియర్ అసిస్టెంట్ వెంకట రామిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, ఎంఈఓ నరసింహరాజు, పంచాయితీ కార్యదర్శిలు విఆర్‌ఓలు, మహిళ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు నాణ్యత, తూకంలో రాజీలేదు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల నమ్మకం ఆశీస్సులతో కొన్ని దశాబ్దాలుగా అనంతపురంలో బంగారు దుకాణాలు నిర్వహిస్తూ వస్తున్నాము. ఇటీవల తమపై వచ్చిన ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదని, బంగారు నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని అనంతపురం జ్యువెలర్స్ అసోషియేషన్ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక గాంధీ బజార్ అసోషియేషన్ కార్యాలయంలో స్టార్ జువెలరీ మార్ట్ శివ ప్రసాద్, గొంది నాగయ్య శెట్టి జ్యువెలర్స్ జనార్ధన్, సయ్యద్ జ్యువెలర్స్ ఇలియాజ్, సిపిఐ జాఫర్, అడ్వకేట్ సిద్దార్థ, సాలార్‌బాషా, మనోహర్‌లు మాట్లాడుతూ.. ఎన్ని కార్పొరేట్ షోరూమ్‌లు వచ్చినా స్థానిక ప్రజలు తమను ఆదరిస్తున్నారని వారి ఆశీస్సులు ఇదే విధంగా తమపై ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల బంగారం తూకంలో తేడాలు ఉన్నాయని ఆరోపించే విధంగా జరిగిన సంఘట నలపై వారు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వాటిని ప్రజలు విశ్వసించ కుండా ఎప్పటిలాగే తమపై ఆధారాభిమానాలు చూపుతున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో తమను కొన్ని దశాబ్దాలుగా ఆదరిస్తున్న కష్టమర్ల నమ్మకాన్ని కోల్పోయే ప్రసక్తే లేదని, బంగారు నాణ్యతలో తూకంలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేదని అసోషియేషన్ నాయకులు పునరుద్ఘాటించారు.



మాట్లాడుతున్న నాయకులు

## విందు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల,

డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో పూజారప్ప కుమారుడు జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవా రం నిర్వహించిన విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆమె వెంట జి ల్లా టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మాజీ జడ్పిటిసి శాలిని, దాదు లూరు కృష్ణారెడ్డి, వీరనారప్ప, శంకర్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

## ఎన్‌పికుంటలో పేకాట రాయుళ్లు అరెస్టు
### - రూ.23,340 స్వాధీనం

నంబులపూలకుంట,

డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండలంలో గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న సమాచారం ఎస్సైకి సమాచారం రావడంతో తన సిబ్బందితో అక్కడకు చేరుకుని దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఐ మందిని పట్టుకోగా మిగత ముగ్గురు పారిపోయినట్లు ఎస్సై వలి బాషా తెలిపారు. పట్టుకున్న వారి వద్ద నుంచి రూ.23,340 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఎస్సైతోపాటు పలువురు సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.


వివరాలను తెలియజేస్తున్న ఎస్సై

# టీచర్ నయా చీటింగ్...!

### స్టాక్ మార్కెట్ పేరుతో రూ.కోటి రుపాయిలకు టోకరా - రెండేళ్లుగా బాధితులను చుక్కులు చూపిస్తున్న టీచర్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితులు - టీచర్ షేక్ మహబూబ్ సైపుల్లా పై కేసు నమోదు చేసిన పోలీసులు పోలీసుల విచారణ నివేదికను డీఈవో పంపించిన సీఐ ఆ నివేదికపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామంటున్న విద్యాశాఖ



టీచర్ షేక్ మహబూబ్ సైపుల్లా పై పోలీసులు కేసు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాఫీ


టీచర్ షేక్ మహబూబ్ సైపుల్లా

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి చాలా గౌరవం వుంది. అలాంటి వృత్తిలో ఉంటూ తమ గౌరవాన్ని పెంచుకోవాల్సిన ఓ టీచర్ అక్రమ సంపాదన మోజులో పడి ప్రజలను మోసం చేస్తున్నారు. స్టాక్ మార్కెట్ పేరుతో ఆశ చూపించి ఏకంగా రూ.కోటి రుపాయిలు తీసుకొని వెనక్కి ఇవ్వకుండా తిప్పుకుంటున్నారు. దీంతో బాధితులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో ఆయన భాగోతం వెలుగులోకి వచ్చింది. అనంతపురం పట్టణా నికి చెందిన ఎం.రామలక్ష్మి రెడ్డి, కె.వేణుగోపాల్, బి.కవిత, కె.పద్మలత, డి.శ్యాం సుందర్‌రెడ్డి, బి.శాంత కుమారిలతో శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం లో పనిచేస్తున్న టీచర్ షేక్ మహబూబ్ సైపుల్లా ఈ స్టోర్ ఇండియా కంపెనీ ఏపి పేరుతో టీం లీడర్ అని, ఏపి కంపెనీ ప్రతినిధి అని చెప్పి ఫైజాన్ ఖాన్ (సిఎండి ఆఫ్ ఈ స్టోర్ ఇండియా అండ్ యాక్సిస్ ఈ-క్రాప్ సొల్యుషన్), ఎం.కె.త్యాగి (డైరెక్టర్ యాక్సిస్ ఈ-క్రాప్ సొల్యుషన్ ప్రైవేట్ లిమిటెడ్) వారిని తమాకు బాగా పరిచయం అని చెప్పి, వారితో దిగిత ఫోటోలు చూపించారు. అలాగే కంపెనీ యొక్క మార్కెటింగ్ విధానం గురించి యూట్యూబ్ , ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాలలో వీడియోలను రెండు రాష్ట్రాలలో ప్రచారం చేస్తున్నారు. వాటిని కూడా బాధితులకు చూపించి అనంతపురంలో ఫిజికల్‌గా మీటింగ్స్ పెట్టి రూ.కోటి రుపాయిలుతో సూపర్ మార్కెట్ పెడితే కంపెనీ ఈ-స్టోర్ ఇండియా సూపర్ మర్కెట్ పెట్టి మీకు మూడు నెలల తర్వాత నుండి నెలకు రూ.4 లక్షలు, సూపర్ మార్కెట్‌లో జరిగే టర్నోవర్‌లో ప్రతి నెల ఐదు శాంత కమిషన్ కూడా ఇప్పిస్తామని చెప్పి ఎమ్మిగనూరు, ఆదోని పట్టణాలలో పెట్టిన సూపర్ మార్కెట్స్‌ను బాధితుల కు చూపించి, ఇవి మూడేళ్ల నుండి నడుస్తున్న కంపెనీ యొక్క సూపర్ మార్కెట్ మాల్స్ అని చెప్పి మమ్మలిని నిమ్మించారని బాధితులు వాపోతున్నారు. తాము ఆరు మంది ఆ టీచర్ మాయ మాటలు నమ్మి, ఇతను ప్రభుత్వ టీచర్ అని, అతను చెప్పిన మాటలు నమ్మి ఆరు మందితో రూ. కోటి రుపాయిలు ఇన్వెస్ట్ చేయించి, మా దగ్గర ఉండి కంపెనీ అకౌంట్ పేరు యాక్సిస్ ఈ-క్రాప్ సొల్యుషన్ ప్రైవేట్ లిమిటెడ్ అకౌంట్ 322086275296, సెక్టర్-2, ఇండియా అని చెప్పి బ్యాంకు అకౌంట్ నుండి మాతో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించారని, తమ ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, పాన్ కార్డు, బ్యాంకు పేమెంట్ రసీదులు అన్ని తీసుకు న్నారని బాధితులు చెబుతున్నారు. అతను, అతని భార్య ఇద్దరు ప్రభుత్వ టీచర్లు కావడంతో తాము నమ్మి పెట్టుబడి పెట్టినామని చెబుతున్నారు. ఆ టీచర్ రెగ్యులర్‌గా కంపెనీ గురించి ఫిజికల్‌గా మీటింగ్‌లు, జూమ్ మీటింగ్లు పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి తమతో పాటు ఇంకా కొంత మందిని ఈ-స్టోర్ ఇండియా కంపెనీకి డబ్బు కట్టించారని తెలిసిందన్నారు. కాని తాము మూడు నెలల తర్వాత మాకు రావాల్సిన డబ్బులు రాలేదని టీచర్‌ను అడగగా...ఇంకా మూడు నెలల సమయం పడుతుందని చెప్పినారని, కానీ ఆ మూడు నెలలు తర్వాత కూడా డబ్బులు రాకపోవడంతో తాము టీచర్‌ను కలిసి తమ డబ్బులు తమకు వెనక్కి ఇప్పించాలని అడగగా...నేను కంపెనీకి మెయిల్ పెట్టినాను, కంపెనీ సిఎండితో మాట్లాడినాను, అక్టోబర్-2020న తిరిగి మీ డబ్బులు వాపసు ఇప్పిస్తానని చెప్పినారని, కంపెనీ సిఎండికి పంపిన మెయిల్ మాకు వాట్సాప్ ద్వారా పంపినారని, అప్పటి నుండి ఇంత వరకు ఎటువంటి డబ్బులు ఇప్పించలేదన్నారు. సూపర్ మార్కెట్ మాల్ పెట్టించలేదని, తాము అడిగిన ప్రతి సారి ఆ టీచర్ ఏదో మాయ మాటలు చెప్పి, మమ్మలను నిమ్మించి కాలయాపన చేస్తున్నారని, ఎప్పుడు మా అందరి డబ్బులు అడిగినా మొదటి వారంలో వస్తాయి లేదా నెలాఖర్‌కు వస్తాయి అని చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డబ్బులు కోసం రెండేళ్లుగా తిరుగుతున్నప్పటికీ ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదని, ఎన్ని సార్లు కలిగి అడిగిన డబ్బులు వెనక్కి ఇప్పించలేదన్నారు. గట్టి అడిగితే...ఒక్క రుపాయి కూడా వెనక్కి ఇప్పించను, మీకు ఇష్టం వచ్చిన వాళ్లకు చెప్పుకోండి , ఏమి చేస్తారో చేసుకోండి, నేను మీ కథ చూస్తానని బెదిరిస్తున్నారన్నారు. ఆ టీచర్‌పై చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడంతో సెప్టెంబర్ 14వ తేదీ అనంతపురం ఫోర్త్ టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ విషయంపై బాధితులు ఆర్జేడీ, శ్రీ సత్యసాయి జిల్లా డీఈవోకు ఫిర్యాదు చేశా రు. దీనిపై సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారిని వివరణ కోరగా...ఆ టీచర్ పై అనంతపురం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేసిన నివేదికలో అతను తప్పు చేసినట్లు తెలింది. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.

**టీచర్‌పై నేరం రుజువు అయింది : అనంతపురం ఫోర్త్ టౌన్ సీఐ సాయినాథ్** : పరిగి మండలంలో పనిచేస్తున్న టీచర్ షేక్ మహబూబ్ సైపుల్లాపై బాధితుల ఫిర్యాదు మేరకు సెప్టెంబర్ 14న కేసు నమోదు చేశాము. విచారణలో కూడా అతనిపై నేరం రుజువు అయింది. సాక్షులను బెదిరించకూడదని అతనికి నోటీసుకు కూడా జారీ చేశాము. ఇదే నివేదికను డీఈవోకు కూడా పంపించాము.

## రెవెన్యూ సదస్సుల్లో భారీగా అర్జీల స్వీకరణ

కూడేరు,

డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉదిరిపికొండ గ్రామంలో డిప్యూటీ తహశీల్దారు సూర్యప్ర తాప్ యాదవ్ ఆధ్వర్యంలోరెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామములో పర్యటించి, గ్రామములో సమస్యలను తెలుసుకొన్నారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి రైతుల భూములకు చెందిన సమస్యలపై తెలియజేసి మీయొక్క భూముల సమస్యలను వీలయనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేయగలమని తెలియజేశారు. వివిధ రకాలుగా ఉన్న సమస్యలపై 121 అర్జీలు అందాయని వాటిపై సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకొనడం జరుగు తోందని డిటి సూర్యప్రతాప్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ చౌదరి, సీఎస్డీటి లక్ష్మిదేవి, విఆర్ఓ లక్ష్మన్న, మండల సర్వేయర్ ఆయేషా, స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న దృశ్యం

## రూరల్ క్రికెట్ లీగ్ ఎఎస్‌ఏ విజయం

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబర్10, ప్రభాతవార్త: ఆర్డిటీ మరియు ఏసీఏ కలసి సంయుక్త ంగా నిర్వహిస్తున్న అండర్-16 గర్ల్స్ రూరల్ క్రికెట్ లీగ్ ఎస్ఎస్‌బిఎన్ వర్సెస్ ఏఎస్ఏ టీమ్‌ల మధ్య విన్సె ంట్ గ్రౌండ్‌లో మ్యాచ్ జరిగింది. టాస్ గెలచి ఎస్ఎస్‌బిఎన్ బ్యాటింగ్ ఎంచుకుంది. 30 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 129 పరుగులు చేశారు. సుమియా తాజ్ 43, గౌతమి 57 పరుగులు చేశారు. అనంతరం ఏఎస్ఏ 13.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టపోయి 130 పరుగులు చేశారు. చైత్ర 66 పరుగులు చేసింది.



చైత్ర, గౌతమి

## మండలంలోని పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

కూడేరు,

డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని నాగిరెడ్డిపల్లి, కలగళ్ల గ్రామాలలో మండల వ్యవ సాయ అధికారి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రవంలో వ్యవసాయ, అనుబ ంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియ జేశారు. అలాగే ఖరీఫ్‌లో వేసిన కం ది, ఆముదం పంటలో సమగ్ర సమస్య రక్షణ గురించి అలాగే రబీ 2024- 25 వేరుశెగనలో సమగ్ర ఎరువుల యాజమాన్యం గురించి, పునర్వ్య వస్తీకరించిన ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం 24-25 గురించిన అవగాహన, వ్యవసాయ అనుబంధ శాఖలు ఉద్యానవన, పట్టుశాఖ, పశుసంవర్ధకశాఖ ద్వారా అమలవుతున్న పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్, ఉద్యాన అధికారి నెట్టికంటయ్య, విహెచ్‌ఏ గిరీష్, స్థానిక ప్రజా ప్రజా ప్రతినిధులు అంజన గౌడ్, ఈశ్వరయ్య, పెద్ద కుళ్లాయిస్వామి, రామాంజినేయులు, నరసింహా, కిరణ్, తిప్పయ్య, గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.


పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## కమ్యునిటీ హెల్పర్స్ పేలిసిటీషన్ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

హౌసింగ్ బోర్డులోని శ్రీ చైతన్య-8 బ్రాంచ్‌లో సోషల్ వీక్ సెలెబ్రేషన్స్‌లో భాగంగా కమ్యునిటీ హెల్పర్స్ పేలిసిట ీషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం సుబ్బారెడ్డి పాల్గొనిపిల్లలకు ప్రెంట్‌లైన్ వారియర్స్ వారి సేవల గురించి ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమానికి సిఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. శ్రీచైతన్య విద్యా సంస్థలు నుంచి సిఐ వెంకటేశ్వర్లు వారి సేవలని అభినందిస్తూ సన్మాన కార్యక్రమం చేశారు. ఆయన చేతులు మీదుగా ఆయాలకు బహుమతులను బహుకరించారు. ప్రైమరీ విద్యార్థులు నృత్య విన్యాసాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నేత్రావతి, కోఆర్డినేటర్ నాగభూషణం, డీన్ అరుణ్, కిరణ్, ప్రైమరీకోఆర్డినేటర్ పూజ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ సబిత ఇన్‌చార్జ్‌లు దైవకృప అర్షియా రషీదా ఉపాధ్యాయ బృందం పాల్గొని వారి సేవలను కొనియాడారు.


కమ్యునిటీ హెల్పర్స్ పేలిసిటీషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం


**CORRECTION IN SURNAME**

I, **B.L.Naresh S/o B.Lakshmanna,** native of Guntakal, Anantapuram (District), now residing at Flat No.5112/5113, 5th Block Janapriya Metropolis, Mothi Nagar, Hyderabad. My surname is **BAYINENI** but it is wrongly mentioned as BAYINE. So my family surname is **BAYINENI** only for all future purposes.


## భూముల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం తహాశీల్దార్ శ్రీధరమూర్తి

పామిడి,

డిసెంబర్ 10 ప్రభాతవార్త

భూములకు సంబందించి అన్ని సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని తహ శీల్దార్ శ్రీధరమూర్తి పేర్కొన్నారు. మండల పరదిలోని కండ్లపల్లి, వంకరాజుకాల్వ గ్రామాల్లో మంగళ వారం రెవె న్యూ సదస్సులను నిర్వహించిన అధికారులు రైతులు, ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ముఖ్యఉద్దేశ్యం అన్నారు. ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామాల అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నామని ఈనేపద్యంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్, విఆర్‌ఓలు, సచివాలయాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

## ర్యెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్

శింగనమల డిసెంబర్ 10 ( ప్రభాతవార్త) రెవెన్యూ సదస్సును సద్వినియం చేసుకొని భూ సమస్యల పరిష్కరించుకోవాలని నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్ తెలిపారు మంగళవారం మండల పరిధిలోని మట్ల గొంది గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సభ వేదిక మీకందరికీ ఉపయోగపడుతుందని మీరు ఇచ్చిన ప్రతి అర్జీకి 45 రోజుల్లో పరిష్కారం చూపబడుతుందని వారు తెలియజేశారు.


**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**SHORT E-TENDER NOTICE FOR CUSTOM PROCESSING**

Short E-Tenders are invited "FROM REPUTED AND EXPERIENCED CUSTOM PROCESSORS FOR PROCESSING, PACKING & STORAGE OF VARIOUS SEEDS PRODUCED DURING THE KHARIF-24 ON RATE CONTRACT BASIS. The tender documents may be downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is **16.12.2024 at 03.00 P.M. and will be opened on same day at/after 03.30 P.M.** The detailed terms and conditions can be seen from tender documents.
Any changes will be placed only on NSC web-site www.indiaseeds.com.

No. Engg 2(01)/Kh-24 /NSC: HYD/24-25
DATED: 10.12.2024
(Gajanand Singh)
REGIONAL MANAGER



**A.P.EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION**

**e-procurement Tender Notice**

Tenders are invited from contractors for **NIT N.14 to 32/EE/APEWIDC/ANTP/AE/2024-25, dated : 10.12.2024,**
**Start date :** 11.12.2024 at 04.00 P.M.
**Last date :** 19.12.2024 up to 04.00 P.M.
**Note :** Details can be viewed at https://tender.eprocurement.gov.in or contact in person at the office of the E.E, APEWIDC, Ananthapuramu Districts Cell : (8008102822).

**Executive Engineer**
**APEWIDC, ANANTHAPURAMU**

04ATP10_04ATP10.qxd 10-12-2024 PM 11:41 Page 1



## సభ్యత్వాల నమోదు కోసం కొనసాగుతున్న విరాళాలు

**- 50వేల రూపాయలు అందించిన రజక కార్పోరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు 50వేల రూపాయల అందజేత - సభ్యుల నమోదులో ప్రతి ఒక్క నాయకుడి బాధ్యత ఉండాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం అర్బన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సభ్యత్వాల నమోదు కోసం విరాళాలు కొనసాగుతున్నాయి. తాజాగా రజక కార్పోరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ 50వేలు రూపాయల సభ్యత్వాల నమోదుకు అందిస్తున్నట్లు ప్రకటిం యారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు రూ.50వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరమేశ్వ ర్‌ని అభినందించారు. పార్టీ కోసం పనిచేస్తున్న పేద వర్గాలకు సభ్యత్వం ఉం డాలన్న ఉద్దేశంతోనే తాను ఈ ఆర్థిక సాయం చేసినట్లు పరమేశ్వర్ తెలి పారు. సభ్యత్వాలు నమోదు అన్నది ప్రతి ఒక్కరిపై ఉన్న బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఒక్క నాయకుడు తమ డివిజన్ పరిధిలో ఉన్న పేదవారిని సభ్యత్వాలు నమోదుచేయించుకునేలా చూడాలన్నారు. ఇంకా కొన్ని డివిజన్లలో సభ్యత్వాల నమోదు తక్కువగా ఉందని, ఆయా వార్డుల వారు రానున్న రెండు మూడు రోజుల్లో తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించా రు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూ టి రమణ, సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ విష్ణు, రజక సం ఘం నాయకులు, టిడిపి నా యకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దగ్గుపాటికి 50వేలు విరాళం అందజేస్తున్న పరమేశ్వర్

## ఇక భూమి ఎవరు ఆక్రమించినా జైలుకే

**- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి - త్వరలో అలాంటి వారిపై చర్యలకు కూటమి ప్రభుత్వం చట్టం**

కొత్త చెరువు డిసెంబర్ 10 ప్రభాత వార్త

పేదల భూములు ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు జైలుకు వెళ్ళడం తప్పదని అలాంటి వారిపై కూటమి ప్రభుత్వం త్వరలో చట్టం తీసుకొస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు పంచాయతీ కార్యాలయంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు రెవెన్యూ సదస్సు కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సర్పంచ్ ఏం రాధమ్మ తహసిల్దార్ నీలకంఠారెడ్డి ఎంపీడీవో నటరాజ్ మేజర్ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న పేదల భూములకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకు రక్షణగా నిలుస్తారని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూమాఫియా తోనే రాష్ట్రంలో ప్రస్తుతం భూతగాదాలు నడుస్తున్నాయని అన్నారు.

వైసీపీ పాలనలో పేదల భూము లను అక్రమంగా దౌర్జన్యంగా లాక్కొని మాఫియా విచ్చలవిడిగా సాగించడం వల్లనే వైసిపి పార్టీ టీడీపీ కూటమి పార్టీ చేతిలో ఓడిపోవడానికి ప్రధాన కారణమన్నారు అంతే కాకుండా జగన్ ముఖ్యమంత్రిగా ప్రజల ఆస్తులపై బ్యాంకు రుణాలు కాజేసేందుకే ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చారని గుర్తు చేశారు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు ఈ విషయంపై పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. అయితే టిడిపి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేస్తామని చెప్పిన మాట మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు రెండవ సంతకం చేసి నిరూపించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో పేదల భూములను ఎవరు ఆక్రమించిన వారిపై క్రిమినల్ యాక్ట్ ప్రకారం జైలుకు పంపిస్తామని తెలిపారు త్వరలో అలాంటి చట్టాన్ని కూటమి ప్రభుత్వం తీసుకొస్తోందని వెల్లడించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అప్పటి వైసిపి పెద్దల ఫోటోలు ముద్రించి ప్రచారం చేసుకున్నారని తెలిపారు ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి లేదు. .మూడు రాజధానులు అని చెప్పి ఒక్క రాజధానికే దిక్కు లేకుండా పోయిందని అన్నారు. వైసిపి ప్రభుత్వ నిర్వహకం వల్ల భూ సమస్యలు తలెత్తయని అలాంటి తగాదాలు లేకుండా చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎలాంటి భూ సమస్యలు లేకుండా చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు అదేవిధంగా కొత్తచెరువులో ప్రధాన సమస్య స్మశాన వాటిక ఏర్పాటుకు పరిష్కారం చూపుతామని అన్నారు బీసీ కాలనీలో 33 కెవి విద్యుత్ లైన్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని తొలగించాలని గ్రామస్తులు కోరారు తప్పకుండా సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రెవెన్యూ సదస్సులకు హాజరు కాని అధికారులకు మెమో ఇవ్వండి . ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఓ రెవె న్యూ సదస్సులు ప్రభుత్వం నిర్వహి స్తుంటే అధికారులు హాజరు కాకపో వడం పై ఎమ్మెల్యే పల్లె సిం ధూరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇంత నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాంటి వారికి మేము జారీ చేయాల ని మం డల తాహసిల్దార్ కి ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల కోసం ప్రభుత్వం ఎం తో మంచి ఉద్దేశంతో కార ్యక్రమాలు చేస్తుంటే అధికా రులు మాత్రం చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని భవిష్యత్తులో ఇలాంటి పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారులు హాజరు కాకపోతే ప్రజలకు ఏమి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. ఇకపై ప్రభుత్వ కార్యక్రమాలకు తాను హాజరైనప్పుడు అధికారుల హాజరు కాకపోతే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తు ందని ఎమ్మెల్యే హెచ్చరించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,, కూటమి ప్రభుత్వం రాకతో గ్రామాల్లో రూపురేఖలు మారిపోయాయని పేర్కొన్నారు. ఐదు నిమిషాల్లోనే గ్రామాల్లో సిసి రోడ్లు త్రాగినీటి సమస్య పరిష్కారం గుంతల మాయమైన ప్రధాన రోడ్లలో గుంతలు పూడ్చడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు అంతే కాకుండా రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన భూ తగాదాల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం అభినందిచేదగ్గ విషయమని అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ భూ తగదాలతో కుటుంబ సభ్యుల మధ్యనే కాకుండా అన్నదమ్ముల మధ్య సంబంధాలు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. ఇకపై అలాంటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భూతగాదా లేని ఆంధ్రప్రదేశ్గా మార్చాలనే ఉద్దేశ్యంతో రెవిన్యూ సదస్సుకు స్వీకారం చుట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సహ్రసులను సద్వినియోగం చేసుకోవా లని మాజీ మంత్రి కోరారు ఈ ప్రభుత్వంలో సంక్షేమం పాటు అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు .అదేవి ధంగా గ్రామాల్లో అనర్హులకు సంక్షేమ పథకాలు అందుతుంటే వాటిని వెరిఫై చేసి తొలగిస్తామన్నారు. అర్హులకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. అతి త్వరలో కొత్త రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు పక్కా గృహాలు మంజూరు చేస్తామని తెలిపారు. అదేవిధంగా కొత్తచెరువులో ప్రభుత్వ లేఅవుట్ అక్రమంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను కోరారు. ఎమ్మెల్యేగా పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయిన విషయాన్ని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

## రైతులను నిలువునా ముంచిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీద్దాం..!

**-రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర, పంట నష్టపోయిన రైతులకు పరిహారం లేదు - కూటమి ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు కావస్తున్నా రైతులకు పెట్టుబడి సాయం ఊసెక్కడ - 13న అనంతపురంలో జరిగే వైఎస్సార్‌సీపీ నిరసన కారక్రమాన్ని విజయవంతం చేద్దాం -రైతులు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామిరెడ్డి పిలుపు**

ఉరవకొండ, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి మండిపడ్డారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్లలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నదాత సుఖీభవ పథకం పేరుతో ప్రతి రైతుకు పెట్టుబడి సాయం 20వేల రూపాయలు ఇస్తామన్న చంద్రబాబు ఏఒక్క రైతుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాల కారణంగా పంట దెబ్బతిని రైతులు అల్లాడి పోతుంటే కనీసం వారికి పంట నష్ట పరిహారం అందించకుండా కూటమి ప్రభుత్వం చోద్యం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

రైతు సమస్యలపై కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలను ఎండగడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర, రైతులకు 20వేల రూపాయలు పెట్టు బడి సాయం, ఉచిత పంట బీమా పునరుద్ధరణ తదితర డిమాండ్లపై ప్రభు త్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైఎస్సా ర్‌సీపీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతాంగానికి అండగా నిలవాల్సి న సమయం వచ్చిందన్నారు. రైతుల గొంతుకగా ప్రభుత్వాన్ని నిలదీద్దాలన్న ఉద్దేశంతో ఆందోళనా కార్యక్రమాలను నిర్వహించదలచామని అందులో భాగంగా ఈనెల 13న అనంతపురంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించే భారీ నిరసన ప్రదర్శన, కలెక్టర్‌కు వినతిపత్రం అందించడం జరుగుతు ందన్నారు. వైఎస్సా ర్‌సీపీ శ్రేణులందరూ రైతాంగం వెంట నడవాలని, అధికారం చేపట్టిన తొలిరోజు నుంచే అధికార తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ సహా హామీలను నిలబెట్టు కోలేక పోయిందన్నారు. వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వం చేసిన పనులను, నెలకొల్పిన వ్యవస్థలను కూటమి ప్రభు త్వం నాశనం చేసింద న్నారు. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యలపై ప్రతిపక్షంగా స్పందించాల్సి న సమయం వచ్చిందని అందరూ ముందుకు రావా లని, మనం చేసిన మంచినంతా నాశనం చేస్తున్న ఈ ప్రభుత్వా తీరును నిరసిస్తూ ప్రభుత్వాన్ని నిలదీద్దామన్నారు. కార్యక్ర మంలో ప్రజలు, రైతులు, వైఎస్సా ర్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ.వై.శివరామిరెడ్డి

## ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

లోపాలు లేకుండా ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేం దుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనంలో ప్రచార ఆధారిత కార్యక్రమాలు, ప్రచార విధానంలో నిరంతరం పర్యవేక్షణ, కంట్రోల్ రూమ్ ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు సంబంధించి 13 శాఖలకు ప్రత్యేకంగా వాట్సాప్, పేపర్లు, టివిలు, సోషల్ మీడియాలో ఎక్కడైనా ప్రతికూల వార్తలు లేదా ఫిర్యాదులు ఏవైనా వచ్చినా సంబంధిత శాఖల అధికారులు వెంటనే యాక్టివేట్ అయి ఆ సమస్యను పరిష్కరిం చాలన్నారు. అంతేకాకుండా కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. ఎక్సైజ్, ఇసుక ధరలపై పర్యవేక్షణ, వరి కొనుగోలు, పెన్షన్ పంపిణీ, గుంతలు లేని రోడ్లు, అన్న క్యాం టీన్లు, దీపం, దేవాలయాల దర్శనం, సంబంధించి దాదాపు 13 శాఖలకు సంబంధించిన అధికారులు వాట్సాప్, పేపర్లు, టివిలు, సోషల్ మీడియాలో ప్రతికూల వార్తలు వస్తే వెంటనే టీంలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలన్నారు. కంట్రోల్ రూమ్‌లో ఆయా శాఖల్లోని ఉద్యోగులకు షిఫ్ట్ వారిగా విధులను కేటాయించే విధంగా చూడాలన్నారు. దీనిని పర్యవేక్షించడానికి ఒక అధికారిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసిలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నియమించ ాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిటిసి వీర్రాజు, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, డిసిఒ అరుణకుమారి, అనంతపురం మున్సిపల్ కమీషనర్ నాగరాజు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



. హాజరైన అధికారులు

## భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు ఏర్పాటు

ఆత్మకూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.యాలేరు గ్రామంలో తహశీల్దార్ లక్ష్మినాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటుచేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు.పి.యాలేరు టిడిపి మహిళ నాయకురాలు జయశీల,శశాంక్‌చౌదరి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని టిడిపి ప్రభుత్వం నిర్ణయించిదన్నారు.అందుల్లో భాగంగా పి.యాలేరు గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు.గ్రామంలో ఎవరికైనా భూ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి ఆర్జీ రూపంలో తెలియజేయాలని ప్రజలకు తెలిపారు.ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై వీలైనంత త్వరలో సమస్యలకు పరిష్కారం అధికారులు చూపుతారన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్కరించే దిశగా తెలుగుదేశం ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ చూపి రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని గురి ంచి వాటిని పరిష్కరించడానికి ఈ సదస్సులు చాలా ఉపయోపడుతాయని,ప్రజలు సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు.పి,యాలేరు రెవెన్యూ సదస్సులో భూ సమస్యలుకు సంబంధించిన 15 అర్జీలు అందాయని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ బాలమ్మ,ఎంపిడిఓ లక్ష్మినరసింహ,ఏపిఓ సుజాత,హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి,టిడిపి నాయకులు లోకనాథ్‌రెడ్డి,వెంకటేసు,బొమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రియలెస్టేట్ వ్యాపారులకు వరంగా మారిన రోడ్డు విస్తరణ పనులు

**రాత్రికి రాత్రి గృహాలు, షాపుల నేలమట్టం - అధికారులు రియలెస్టేట్ వ్యాపారుల మధ్య చేతులు మూరిన రూ.లక్షలు - గ్రామపంచాయతీ వసూళ్ళ పర్వం అంతా 'గుండు'మయం అధికారుల మౌనం దేనికి సంకేతమో..?**

పామిడి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

రెండవ ముంబాయిగా ప్రసిద్ధిగాంచిన పామిడి పట్టనంలో ట్రాఫిక్ సమస్య అందరినీ వెంటాడుతుండగా గ్రామపంచాయతీ అధికారులు బిసిసి రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణల తొలగింపు, విస్తరణ పనులంటూ ఫారెస్టు బంగ్లా వద్ద కేవటం కొన్ని గృహాలు, షాపులను రాత్రికి రాత్రి నేలమట్టం చేయటం రియలెస్టేట్ వ్యాపారులకు కలిసొచ్చిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ఇటీవల పామిడిడి గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన గోపాల్ ప్రధానంగా బిసిసి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువల వెలికితీత, ఆక్రమణల తొలగింపు, రోడ్డు విస్తరణ అంటూ చేపట్టిన చర్యలను కొందరు స్వాగతిస్తుండగా మరి కొందరు వ్యతిరేకిస్తున్న విషయం చర్చానీయాంశంగా మారింది. ప్రధానంగా డ్రైనేజీ కాలువల వెలికితీత, ఆక్రమణల తొలగింపు, రోడ్డు విస్తరణ పనులు సాధారణంగా ఒకచోట నుండి మొదలుపెట్టి మరోచోట ముగింపు పలుకాల్సి వుంది. అయితే ఇక్కడ అధికారులు ఇష్టారాజ్యంగా రోడ్డు ప్రక్కన చిరువ్యాపారులు, టీస్టాల్స్ నిర్వాహకుల జీవనాధారం దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. సదరు అధికారి బిసిసి రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి షాపుల నిర్వాహకులకు ముందస్తుగా నోటీసులను జారీ చేసి తొలగింపు ప్రక్రియను ఒకచోట మొదలుపెట్టి నిరంతరంగా పనులు చేపట్టి మరోచోట ముగించి ఉన్నట్లైతే ప్రజలు పట్టణ ప్రముఖులు హర్షించే వారని అలా కాకుండా కేవలం ఒకచోట (ఫారెస్టుబంగ్లా వద్ద) గృహాలు, షాపులను తొలగించి తదనంతరం ఆక్రమణల తొలగింపు, విస్తరణ పనులకు స్వస్తి పలకటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైంది. సదరు గృహాలు, షాపుల తొలగింపు ప్రక్రియలో సంబందిత అధికారులు, పారెస్టుబంగ్లా సమీపంలోని భూమికి సంబందించిన రియలెస్టేట్ వ్యాపారుల మద్య రూ.లక్షలు చేతులు మారినట్లు పలువురు బహిరంగంగానే చర్చించుకుటుండటం గమనార్హం. ఇకపోతే గ్రామపంచాయతీ కార్యాలయం నందు అధికారి తన తరువాత ఎలాంటి వ్యవహారాలనైనా చక్కబెట్టేందుకు తనతో పాటు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు సము చిత స్థానం కల్పించి బాద్యతలను అప్పగిస్తుండటం షరా.. మామూలే.. కానీ ఇక్కడ మాత్రం ఒక కాంట్రాక్టు ఉద్యోగి అదీకూడా పారిశుద్ద్య పనుల కోసం తీసుకుని అత నికి అదే క్యాటగిరీకి చెంది న మరొకరికి అగ్రతాంబూ లం ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగుల ంతా సదరు కాంట్రాక్టు ఉద్యో గులు చెప్పినట్లే నడుచు కోవాలని వారికి చెబితే తనకు చెప్పినట్లేన ని ఆదేశాలు జారీ చేసినట్లు కార్యాలయ వర్గాలు తెలియజేస్తుండటం గమనించ దగ్గ విషయం. దీంతో గ్రామపంచాయతీ పరిదిలో వసూళ్ళ పర్వం అంతా సదరు కాంట్రాక్టు ఉద్యోగి 'గుండు'మయం అంటూ ఆరోపణలు గుప్పుమం టున్నాయి. ఈక్రమ ంలో సదరు కాంట్రాక్టు ఉద్యోగులు అధికారి స్థానంలో ప్రభుత్వ ఉద్యోగులపై పెత్తనం చెలాయిస్తూ అసభ్య పదాజాలంతో దూషిస్తూ 'నేనే రాజు నేనే మంత్రి' అన్న చందంగా వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గ్రామపంచాయతీలో ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ అటు జిల్లా పంచాయతీ అధికారి ఇటు మండల పంచాయతీల విస్తరణ అధికారి కానీ పట్టించుకున్న పాపానపోలేదని కార్యాలయ వర్గాలు బహిరంగంగా చర్చించుకుటుండటం కొనమెరుపు. ఇప్పటికైనా ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పామిడి పట్టణంలో ఇప్పటివరకూ చేపట్టిన బిసిసి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువల వెలికితీ, ఆక్రమనల తొలగింపు, రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఇదేక్రమంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు ప్రభుత్వ ఉద్యోగులకు సముచిత స్థానాన్ని కల్పించి కాంట్రాక్టు ఉద్యోగుల ఆగడాలకు కళ్ళేం వేస్తూ వారిని ఏ పనుల కోసం తీసుకున్నారో అలాంటి పనులనే చేయించాల్సి న అవసరం ఎంతైనావుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



పామిడి గ్రామపంచాయతీ కార్యాలయం ఇదే.

## చంద్రన్న పాలనలో భూ సమస్యల పరిష్కారం - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త) :

గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు భూ సమస్యలతో సతమతమ య్యారని, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ ఓ సమస్యలు లేని రాష్ట్రంగా మారబోతోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం దిగువ చెర్లోపల్లి పంచాయతీలోని గంగిరెడ్డిపల్లి సచివాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆస్తి కలిగి ఉండడం ప్రజల హక్కు అన్నారు. భూమిని ఎవరైనా ఆక్రమిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు. జగన్ గతంలో రాష్ట్రంలో భూ అలజడి సృష్టించి గ్రామాల్లో కక్షయలు రేపారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిందన్నారు. మళ్ళీ జగన్ అధికారంలోకి వచ్చి ఉంటే ప్రజల ఆస్తికి రక్షణ ఉండేది కాదన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని గ్రామాల్లో రూ. 20 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో 195 చెరువులను నింపడమే ఎమ్మెల్యే ఆశయమన్నారు. అంతే కాకుండా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ల డంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని అభినం దించారని గుర్తు చేశారు. సత్య సాయి బాబా 100వ బర్తడే వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్య ంలో నిర్వహించాలని కోరడం తో ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని మాజీమంత్రి వెల్లడించారు. త్వరలో రేషన్ కార్డులు, నూతన పింఛన్లు, ఇంటి పట్టాలు, కొత్త ఇళ్ళు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి, సర్పంచ్ కామాక్షమ్మ, తాహసిల్దార్ అనుపమ, వ్యవసాయ అధికారి బ్రహ్మం, అటవీ శాఖ అధికారి రాహుల్, సర్వేయర్ లక్ష్మీబాయి, రాజేష్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర

## దళారులను నమ్మి మోసపోవద్దు..ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తోంది..

**వరి కొనుగోలు కేంద్రంని ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతపురం జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ ఐఏఎస్**

గార్లదిన్నె డిసెంబర్ 10ప్రభాత వార్త :

మంగళవారం గార్లదిన్నె మండలకేంద్రంలోని కల్లూరు రైతు సేవా కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రంని జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ ఐఏఎస్ సందర్శించారు..ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ ఐఏఎస్ రైతు సేవా కేంద్రం సిబ్బంది,పి ఏ సి ఎస్ సిబ్బంది మరియు సివిల్ సప్లై సిబ్బందితో మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం మద్దత్తు ధర 2300/ క్యూటిఎల్ రూపాయలతో కొనుగోలు చేస్తోందన్నారు..కాబట్టి రైతులకు బయట వ్యాపారస్తులకు తక్కువ ధర అమ్మకుండ మద్దతు ధరకు ప్రభుత్వంకి అమ్మేలా చూడాలని సూచించారు..అలాగే రైతులకు రానున్న మూడు రోజుల్లో వర్షాల కారణంగా రోడ్ల పైన ఆరబెట్టిన వరి ధాన్యంనీ సురక్షిత ప్రాంతాలకు తరలివ్వాలని కోరారు..ప్రభుత్వం రైతుల కోసం మద్దతు కేంద్రాలు ఏర్పాటు చేసింది కాబట్టి ఈ పంట నమోదు మరియు ఈకెవైసి (బయో మెట్రిక్) చేసుకున్న ప్రతి రైతు ప్రభుత్వానికే మద్దతు ధరకే వరి ధాన్యాన్ని అమ్మాలని పేర్కొన్నారు..అలాగే తేమ శాతం 17 కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ, వ్యవసా య సహాయ సంచాలకులు రవి, మండల వ్యవసాయ అధికారి పి.సోమశేఖర్, డిఏం సివిల్ సప్లై డిసిఒ మేడం, ఏఈఒ స్రవంతి,పిఏసిఎస్ సిబ్బంది,రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు



వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి - ఓడి చెరువు ను మరో కోస్తా గా మారుస్తాం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 10, ప్రభాతవార : ఎన్నో ఏళ్లగా నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికే ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు సూచించారు. ఓడి చెరువు మండలంలోని వీర ఓబునపల్లిలో మంగళవారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల్లో భూతగాదాలపై ఎక్కువగా ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాహకం వల్ల భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. ఈ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులను నింపడమే లక్ష్యంగా మన ఎమ్మెల్యే పెట్టుకున్నారని గుర్తు చేశారు. ఈచెరువులు నింపితే ఓడి చెరువు మండలం మరో కోస్తా ప్రాంతంగా మారుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే పెన్షన్ల పెంపుతో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు . అంతేకాకుండా జగన్ ముఖ్యమంత్రిగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు రెండవ సంతకం తో రద్దు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే పుట్టపర్తి నియోజకవర్గంలో 20 కోట్లతో గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గుంతల మయమై



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## శైలజమ్మ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**- ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి**

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని నిర్వహిస్తున్న శైలజమ్మ ట్రస్ట్ చైర్మన్ అరవింద నారాయణరెడ్డిని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమీషన్‌చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి అభినందించారు. మంగళవారం సాదారణ తనిఖీలో భాగంగా తాడిపత్రికి వచ్చిన ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి పట్టణంలోని త్రిబుల్‌ఎస్ఆర్ఎం మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన భోజనాన్ని రుచి చూసి ఎవరు భోజన నిర్వాహకులు అని అక్కడ వున్న ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అందుకు అక్కడున్న ఉపాధ్యాయులు శైలజమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని 23 పాఠశాలలకు భోజనాన్ని అందిస్తున్నారని తెలిపారు. వెంటనే అక్కడి నుండి శైలజమ్మ ట్రస్ట్ నిర్వహిస్తున్న వంటశాల వద్దకు వెళ్లి అక్కడ వంట పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫుడ్ కమీషన్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించడంతో పాటు ఎంతో పరిశుభ్రంగా అధునాతమైన స్టీమ్ కుక్కర్లను వినియోగించి భోజనాన్ని విద్యార్థులకు అందిస్తుండడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సి పల్‌చై ర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి స్ఫూర్తితో తన భార్య జ్ఞాప కార్థం ఈ ట్రస్ట్‌ను నిర్వహి స్తుండడం జరుగు తోందని ఆయన తెలియచేశారు.



అరవింద నారాయణరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం